
పాఠశాలలో ఏర్పాటు చేసిన వేదిక


ఆవరణలో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం, ఆకట్టుకుంటున్న పచ్చదనం


పాఠశాల టాయ్‌లెట్‌లో వాష్‌బేసిన్లు

ప్రభుత్వ బడి.. నూతన ఒరవడి..

- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు అన్ని వసతులు

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా మారాయి. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చెందాయి. గతంలో శిథిలావస్థలో, వసతుల లేమితో కొట్టుమిట్టాడే పాఠశాలలు నేడు అన్ని వసతులతో, ఇంగ్లిష్ మీడియం బోధనతో దూసుకుపోతున్నాయి. పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థులకు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పించింది.

మారిన తలరాత

మనబడి నాడు – నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల తలరాత మారింది. మొదటి, రెండో విడత కార్యక్రమాల ద్వారా రాజమహేంద్రవరం రూరల్, కడియం మండలాల్లోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు అన్ని హంగులు కల్పించారు. రన్నింగ్ వాటర్‌తో టాయిలెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. రక్షిత నీటి (ప్యూరిఫైడ్) సౌకర్యం కల్పించారు. పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మత్తులు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో గ్రీనరీ, ఫ్లోరింగ్, గేటు, వేదిక, హ్యాండ్‌వాష్, బాలబాలికలకు టాయిలెట్లు, ప్రహరీ ఎత్తు పెంచడంతో పాటు పాత మరుగుదొడ్లను రీమోడలింగ్ చేశారు. విద్యార్థులు, సిబ్బందికి నూతన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేశారు.


శాటిలైట్ సిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం

మండలం	పాఠశాలలు	అదనపు తరగతి గదులు	నాడు – నేడు ప్రాజెక్టులు	కాంపౌండ్ వాల్స్	నగదు (రూ.లక్షల్లో)
రాజమహేంద్రవరం రూరల్	49	16	42	11	1,953.42
కడియం	36	12	28	9	1212.78
మొత్తం	85	28	70	20	3166.2

క్లుప్తంగా

జగన్ మేనిఫెస్టోపై ప్రజల హర్షం


డాక్టర్ అనసూరి పద్మలత

రాజమహేంద్రవరం సిటీ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ఆయన పొందుపర్చారని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాటితో పాటు చెప్పని పథకాలను కూడా జగన్ అమలు చేశారన్నారు. ఆయన పాలనలో పేదరికం తగ్గిందని, సంక్షేమ పథకాలతో ప్రజలు జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు.

2,72,826 మందికి ఓటరు స్లిప్పులు


మాట్లాడుతున్న ఆర్వో తేజ్ భరత్

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలో 2,72,826 మందికి ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తామని జాయింట్ కలెక్టర్, ఆర్వో ఎస్.తేజ్ భరత్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలకు మంగళవారం స్లిప్పులు అందించారు. ఆర్వో తేజ్ భరత్ మాట్లాడుతూ 267 మంది బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి, ఓటర్లకు స్లిప్పులు అందజేసి, సంతకాలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐ.సాయిబాబా, కొండయ్య, వైవీకే అప్పారావు, బి.రమాదేవి పాల్గొన్నారు.

ఎస్సై షరీఫ్‌కు సత్కారం

కంబాలచెరువు: జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై సీఎం షరీఫ్‌ను మంగళవారం ఎస్పీ పి.జగదీష్ సన్మానించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. విరమణ తర్వాత కూడా పోలీసుశాఖా పరంగా ఏ అవసరం ఉన్నా స్వయంగా వచ్చి తనను కలవచ్చని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు పి.అనిల్ కుమార్, ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, టి.సర్కార్, ఎల్.చెంచిరెడ్డి పాల్గొన్నారు.

న్యాయ పోరాటంతో విజయం సాధించాం


సమావేశంలో మాట్లాడుతున్న మేడా శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: గాజు గ్లాసును ఫ్రీ సింబల్‌గా చేయడానికి ఆర్పీసీ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని న్యాయపోరాటం చేసి, గెలిచిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) వ్యవస్థాపకుడు మేడా శ్రీనివాస్ తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో చాలా చోట్ల స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు వచ్చిందన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పోటీ చేయని స్థానాల్లో ఇతరులకు గాజు గ్లాసు గుర్తు వచ్చిందన్నారు. రాష్ట్రంలో 12 ఎంపీ, 8 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తోందన్నారు. సమావేశంలో తిరుపతి వెంకటరవి, కాసా రాజు, పెండ్యాల కామరాజు, సిమ్మా దుర్గారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: అత్యవసర మరమ్మతుల కారణంలో నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. ఉదయం 6 నుంచి 9 గంటల గంటల వరకు లాలాచెరువు ఏరియా, సుబ్బారావుపేట, నారాయణపురం, సైకిల్ కాలనీ, గోపాల్ నగర్ పుంత, గాంధీపురం 4, రెవెన్యూ కాలనీ, పోస్టల్ కాలనీ, సాయిదుర్గా నగర్, మల్లిన నగర్, రామాలయం సెంటర్, జేఎన్ రోడ్డు , తరుణి కాంప్లెక్స్, అభయ హాస్పిటల్, రత్న అపార్టమెంట్స్, వాంబే కాలనీ, పోలీస్ క్వార్టర్స్ బ్యాక్ సైడ్, ప్రకాష్ నగర్, రాజేంద్రనగర్, దానవాయిపేట, నెహ్రూ నగర్, సీటీఆర్ఐ, గాంధీపురం, హౌసింగ్ బోర్డ్ స్పిన్నింగ్ మిల్ కాలనీ, జయశ్రీ గార్డెన్స్, కోకా భాస్కరమ్మ నగర్, మహాలక్ష్మి టెంపుల్ స్ట్రీట్స్, ప్రగతి మార్గ్, షిరిడి సాయి మార్గ్, సీతంపేట, గోకవరం బస్టాండ్ ఏరియాలలో సరఫరా ఉండదు.

✤ ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ పీఅండ్‌టీ కాలనీ, 5వ నంబర్ బస్టాండ్, కోరుకొండ రోడ్, రాజా థియేటర్, క్వారీ సెంటర్, టీవీ రోడ్ , కొంతమూరు, భవానీపురం, రామదాస్ పేట, పనసచెట్టు సెంటర్, సంజీవ నగర్, జయకృష్ణాపురం, వీరభద్రపురం, ఇన్‌కం టాక్స్ ఆఫీస్, ఆదెమ్మ దిబ్బ, హరిపురం, సుబ్బరాయపురం, లలితా నగర్, విద్యానగర్, సుభాష్ నగర్ ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుంది.

కాంగ్రెస్ ప్రచారం

కడియం: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ మంగళవారం జేగురుపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- ఎంపీ భరత్‌రామ్
- నగరంలో విస్తృత పర్యటన


మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: ఆదిరెడ్డి కుటుంబం నగరంలో చేసిన అభివృద్ధి శూన్యమని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 37వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతలమని చెప్పుకునే ఆదిరెడ్డి కుటుంబం ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. తాను ఎంపీగా నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి అద్భుతంగా తీర్చిదిద్దానన్నారు. 2019 ఎన్నికలలో సిటీ ఎమ్మెల్యేగా గెలిచిన టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి భవాని నగరానికి చేసిందేమీ లేదన్నారు. జగనన్న ప్రోత్సాహంతో నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశానో నా ప్రోగ్రెస్ ప్రజల ముందు ఉంచుతున్నానన్నారు. కార్యక్రమంలో సబ్బారపు సూరిబాబు, సుందర్‌సింగ్ పాల్గొన్నారు.

278 మందికి వైద్య పరీక్షలు

కడియం: ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కడియంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 278 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు శిబిరం ఇన్‌చార్జి ఎం.మణిజ్యోత్స్న తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఒకరిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశామన్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామన్నారు.

జగన్ పాలనలో సామాజిక న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్, చిత్రంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్

- ఎంపీ, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌రామ్
- నగరంలో విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ కలయిక

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సామాజిక న్యాయం సాధ్యమైందని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. నగరంలో రౌతు తాతాలు కల్యాణ మండలంలో మంగళవారం జరిగిన విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ కలయికలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. భరత్‌రామ్ మాట్లాడుతూ జగన్ అమలు చేసిన నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో అన్ని వర్గాలకూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. ఈబీసీ నేస్తం, కాపు నేస్తం తదితర పథకాలు ద్వారా అగ్రవర్ణాలలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు నామినేటెడ్ పదవులు కేటాయించారన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తున్న జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బీసీ సంఘాల సమాఖ్య చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎంపీ భరత్‌రామ్

ఎంపీగా నగరానికీ, ప్రజలకూ ఎంత వరకూ సేవ చేయాలో అంతకుమించి చేశానని, దాన్ని గుర్తించిన టీడీపీ, జనసేన నాయకులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఎంపీ భరత్‌రామ్ అన్నారు. 7వ డివిజన్ గోరక్షణ పేటలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సుమారు 300 మంది మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఒకే కుటుంబంలో 16 సంవత్సరాలు మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పదవులు పొందిన ఆదిరెడ్డి కుటుంబం నగరానికి, ప్రజలకు ఏమి చేశారో ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రజల ముందు ఉంచాలన్నారు. తన భర్తను గెలిపించమని సిట్టింగ్ ఎమ్మెల్యే ఎలా అడుగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. జగనన్న ఏది చెప్పారో అది చేశారన్నారు. చంద్రబాబు అబద్ధమని, జగనన్న నిజం అన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి ముంగిటకే పథకాలు

- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన
- మంత్రి వేణుగోపాలకృష్ణ

కడియం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేరాయని మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలిసి ఆయన కడియంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు గిరజాల వెంకటస్వామి నాయుడు, గిరజాల వీర్రాజు (బాబు)ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి వేణు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొలినాళ్ల నుంచే రాష్ట్రాభివృద్ధి, ప్రజల బాగు కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. జగనన్న సంక్షేమానికి మద్దతు ఇద్దామన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, గూడూరిని ఎంపీగా గెలుపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, తాడాల చక్రవర్తి, బత్తుల రాము, దొంతంశెట్టి వీరభద్రయ్య, కొండపల్లి పట్టియ్య, శాక పట్టాభి, వేముల ప్రసాద్, తిరుమలశెట్టి శ్రీను, కట్టా జమీందార్, గుబ్బల నాగార్జున, కోత్తూరి బాల నాగేశ్వరరావు, మద్దాల అను, వెలుగుబంటి అచ్యుతరామ్, దాసరి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి వేణుగోపాలకృష్ణ

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు

రాజమహేంద్రవరం రూరల్: దశాబ్దాల పాటు టీడీపీ జెండా మోసినప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడంతో శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన మహిళా నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. మంగళవారం శాటిలైట్ సిటీలో మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారిలో టీడీపీ బూత్ ఇన్‌చార్జులు, సీనియర్ మహిళా నాయకులు కొమిరిశెట్టి ధమన్న, కొలికోటి రాజేశ్వరితో పాటు, బొబ్బిలి సత్యనారాయణ, వారి అనుచరులు సుమారు 500 మంది ఉన్నారు. వారందరికీ మంత్రి వేణు సాదరంగా కండువాలు వేసి ఆహ్వానం పలికారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందించడం వలనే ప్రతి కుటుంబం వైఎస్సార్ సీపీని ఆదరిస్తోందన్నారు. ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్రా గాయత్రి, కాపా పోసిరత్నం, అంజలి దేవి, అరుణ కుమారి, వెంకటలక్ష్మి, గంగాభవాని, పల్లి సాయమ్మ, జానకి పాల్గొన్నారు.


కడియంలో ప్రచారం చేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు, పార్టీ నాయకులు

వైఎస్సార్ సీపీ సత్తా చాటుదాం

- చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే రాజా, డాక్టర్ శ్రీనివాస్

రాజానగరం: సామాజికవర్గ సమీకరణలు చేసుకుంటూ జనసేన నాయకులు పగటి కలలు కంటున్నారని, ఈ సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ సీపీ సత్తా ఏమిటో వారికి తెలియజేయాలని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని చక్రద్వారబంధంలో మంగళవారం వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి రాజానగరం కంచుకోటని, ఆ విషయాన్ని భారీ మెజార్టీతో గెలిచి నిరూపిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో నియోజకవర్గంలో ఎవ్వరూ చేయనంత అభివృద్ధి, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఈ విషయాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు గుర్తు చేస్తూ చైతన్యపర్చాలన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజా ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి పనులు చేపట్టారని, విశాలమైన రోడ్లు, పక్కా డ్రైనేజీలతో ప్రజలకు అవసరమైన అనేక మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. వీటనన్నింటినీ ప్రజలకు వివరించి, ఫ్యానుగుర్తుకు ఓట్లు వేయాలని కోరాలన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజా, ఎంపీ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాస్

ఆదర్శ గ్రామంగా ఫరిజల్లిపేట

రాజానగరం: ఫరిజల్లిపేటను ఆదర్శ గ్రామంగా మార్చేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రయత్నం చేస్తుందని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు అన్నారు. ఆ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి జిల్లాలో ఈ గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. ఇందుకు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలను ప్రజల నుంచి కోరుతున్నామన్నారు. న్యాయ పరమైన సమస్యలను, వివాదాలను పరిష్కరించి, వివాద రహితంగా మారుస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను తమ సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రెహమాన్, సీఐ కాశీవిశ్వనాథ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.లలిత, సీడీపీఓ నాగమణి, లాయర్ డి.వెంకటేశ్వరరావు, పారా లీగల్ వలంటీర్ వరప్రసాద్, వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంత్యుత్సవం


శ్రీశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న రాజబాబు తదితరులు

సీటీఆర్ఐ: స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ, కళా గౌతమి సంయుక్త నిర్వహణలో మంగళవారం శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నన్నయ విశ్వవిద్యాలయం ఆచార్యులు తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ దశాబ్దం నాదని ఎలుగెత్తి నినదించిన కవి శ్రీశ్రీ అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎబిల్ రాజబాబు మాట్లాడుతూ కవిత్వమే ఊపిరిగా బతికిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ పీవీబీ సంజీవరావు సభకు అధ్యక్షత వహించారు.

కంబాలచెరువు: ఎన్ని తరాలు మారినా తరగని సంపదగా మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం నిలుస్తుందని వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. స్థానిక మెగా జూనియర్ కళాశాలలో మంగళవారం శ్రీశ్రీ జయంతి నిర్వహించారు. సమితి అధ్యక్షులు దేశరెడ్డి బలరామ నాయుడు, కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ గంగాధర చౌదరి, సభ్యులు పాల్గొన్నారు.

కడియం: ప్రజా సాహితీ సృజనకారుడు శ్రీశ్రీ అని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి కళా సేవాసమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు అన్నారు. అరసం అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం కడియంలో శ్రీశ్రీ జయంతి నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు తోరాటి వసంతరావు, దువ్వూరి సుబ్బమ్మ స్మారక కమిటీ ప్రధాన కార్యదర్శి చిక్కాల ఈశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయులు ముప్పన మూలయ్య, తిప్పాన రవిశంకర్, యుటిఎఫ్ నాయకులు ఉంగరాల వీరభద్రరావు పాల్గొన్నారు.

ఎండల నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం

మధురపూడి: పెరుగుతున్న ఎండలు రీత్యా నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని కోరుకొండ ఎంపీపీ ఉల్లి వీర వెంకట సత్యసూర్యకుమారి అన్నారు. కోరుకొండ మండలం కాపవరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన సూర్యకుమారి మాట్లాడుతూ పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలు 81 శాతం ఉత్తీర్ణత సాధించడం, కణుపూరు హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలవడం అభినందనీయమన్నారు. సమావేశంలో ఎంపీడీఓ హేమ సుందరరావు, జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ కోరుకొండ మండలం మాజీ కన్వీనర్ ఉల్లి బుజ్జిబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ సూర్యకుమారి

జగన్ పాలనలో పేదల సంక్షేమం

- డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ
- జోరుగా ఎన్నికల ప్రచారం

సీతానగరం: ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలందరూ ఆర్థిక అభ్యున్నతి సాధించారని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా భార్య డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ అన్నారు. మండలంలోని చీపురుపల్లి, అచ్చయ్యాపాలెం, నాగంపల్లి గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజా, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో రూ 1,773 కోట్లతో అభివృద్ధి, మరో రూ.1,377 కోట్లతో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్‌లు గోపిశెట్టి సత్య అనురాధ, దోసపాటి వీరచంద్రం, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, గోపిశెట్టి అచ్చారావు, మన్నెల్లి వెంకట్రావు, మన్నెల్లి పెద్ద మరియమ్మ, బుక్కె లక్ష్మి, గొంతె పార్వతి, మన్నెల్లి చిన మరియమ్మ, గోపిశెట్టి పెద్ద తులసీరావు, దువ్వాడ జ్యోతి, బందుల మరియమ్మ, చొక్కా సురేష్, కోలా చక్రం, బుక్కె పోశియ్య తదితరులు పాల్గొన్నారు.


చీపురుపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ

సాక్షి-సినిమా



శ్యామల :	గీతాంజలి మళ్లీ వచ్చింది
సూర్యమినీ :	ఘోస్ట్ బస్టర్స్
సూర్యప్యాలెస్ :	గాడ్జిల్లా అండ్ కాంగ్,అభిగెయిల్
స్వామి :	ది ఫ్యామిలీ స్టార్
శివజ్యోతి :	లవ్‌గురు
అనుశ్రీ :	మంజుమ్మల్ బాయ్స్
రాజా :	బడేమియా చోటేమియా
ఊర్వశి :	రత్నం
రంభ :	ఓం భీమ్‌బుష్
మేనక :	టెనెంట్
అప్సర :	టిల్లు స్క్వేర్
కుమారి :	టిల్లు స్క్వేర్
నామవరం	
వీఎస్ మహల్ :	రత్నం
ధవళేశ్వరం	
మురళీకృష్ణ :	గాడ్జిల్లా అండ్ కాంగ్
కడియం	
వెంకటసూర్య :	రత్నం